



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 18 డిసెంబర్ 2025


### ప్రమాణ స్వీకారానికి ముందే...

# పనుల బిల్లుల హడావిడి?

## పాత పాలకుల ఎంబీలపై నూతన సర్పంచుల్లో ఆందోళన



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొత్త పాలకవర్గం ఇంకా ప్రమాణ స్వీకారం చేయకముందే, పాత పాలకులు తాము చేసిన పనులకు సంబంధించిన ఎంబీలను చేయించుకుంటున్నారనే ఆరోపణలు పలు గ్రామాల్లో వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఆదాయం కలిగిన గ్రామాల్లో మాజీ ప్రజాప్రతినిధులు చేసిన పనులపై సందేహాలు

మిగతా 2 లో..

### గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు

# సహకరించిన అందరికీ ధన్యవాదాలు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి....**

జిల్లాలో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా పూర్తవ్వడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా అంకితభావంతో పనిచేసిన రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బంది, పోలీస్ శాఖ, రవాణా శాఖ, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారుల సహకారం అభినందనీయమని తెలిపారు.అలాగే ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా సహకరించిన అభ్యర్థులు, మీడియా ప్రతినిధులకు శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.ప్రజాస్వామ్య పండుగగా నిలిచిన గ్రామ పంచాయతీ ఎన్నికలనువిజయవంతంగా పూర్తిచేయడంలో అందరి సహకారం కీలకమైందని కలెక్టర్ పేర్కొన్నారు.

## మహాత్మా గాంధీ..నెహ్రూ..రాహుల్ గాంధీ కుటుంబం చరిత్ర లేకుండా చేయండి అని మోడీకి అధికారం ఇచ్చారా..?

## ప్రజల పరిపాలన చేయమని అధికారం ఇచ్చారా..?

### డిల్లీ బీజేపీ దీనికి సమాధానం చెప్పాలి జగ్గారెడ్డి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

మొన్నటి వరకు జవహర్ లాల్ నెహ్రూ.. ఇప్పుడు మహాత్మా గాంధీలను దేశ చరిత్రలో లేకుండా చేసే కుట్ర చేస్తుంది బీజేపీ నాయకత్వం మహాత్మా గాంధీ 1930 లో దేశ ప్రజల కోసం సత్యాగ్రహం చేశారు.. నెహ్రూ




12 ఏండ్లు జైలు జీవితం అనుభవించారుఇందిరాగాంధీ ఆరేళ్లు ప్రజల కోసం జైలుకు వెళ్లారుమోదీ .. అమిత్ షా లు అప్పుడు పుట్టనే లేదు.. కానీ వాళ్ళను టార్గెట్ చేస్తున్నారు మోడీదేశ ప్రజలు గమనించాలి 1930 లో మహాత్మా గాంధీ సీతా రాముల ఆదర్శాలు దేశ ప్రజలకు చెప్పారు. అప్పటి ఆదర్శాలు వాళ్ళవిఇవాళ సీతారాముల దేవుడి పేరుతో మూడు సార్లు ప్రధాని అయ్యాడు మోదీఇది వీళ్ళ రాజకీయం దేశ ప్రజలు ఇది గమనించాలి ఉప్పు సత్యాగ్రహం లో సీతా రాముల పేరుతో ప్రజల్ని ఏకం చేశారు మహాత్మా గాంధీఇప్పుడు బీజేపీ నేతలు రాముడి పేరు చెప్పి రాజకీయం చేస్తున్నారు 8 కోట్ల మందికి ఉపాధి పొందుతున్న పథకం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంసోనియా గాంధీ.. తెచ్చిన మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో గాంధీ

మిగతా 2 లో..

## కుకునూరుపల్లి మండలంలో బిఆర్ఎస్ మద్దదారుల సర్పంచుల ఆధిపత్యం....



6 లో..

## న్యాల్కల్ మండలంలో హస్తం హవా..



6 లో..

# మహాత్మా గాంధీ..నెహ్రూ..రాహుల్ గాంధీ కుటుంబం చరిత్ర లేకుండా చేయండి అని మోడీకి అధికారం ఇచ్చారా..?


# ప్రజల పరిపాలన చేయమని అధికారం ఇచ్చారా..?

(మొదటి పేజీ తరువాయి..)

పేరు తొలగించారు మోదీఇది కూడా ప్రజలు గ్రహించాలి .మహాత్మా గాంధీ..నెహ్రూ ..రాహుల్ గాంధీ కుటుంబ చరిత్ర చెప్పేందుకు సంగారెడ్డి నియోజక వర్గం లక్ష మంది ప్రజలతో సభ ప్రపంచం అంతా మహాత్మా గాంధీ అడుగు జాడల్లో నడుస్తుంటే.. బీజేపీ పార్టీ మాత్రం మహాత్మా గాంధీ చరిత్ర అణగదొక్కాలని చూస్తుంది రాహుల్ గాంధీనీ దేశ ప్రజలు వచ్చే ఎన్నికల్లో300 ఎంపీ సీట్లతో ప్రధాని నీ చేస్తారు అప్పుడు అదానీ.. అంబానీ.. సీబీఐ.. ఈడి..లు మీ ముఖం ఎక్కడపెట్టుకుంటారు జగ్గారెడ్డి . పార్లమెంట్ లో ప్రజా సమస్యలపై చర్చించే పరిస్థితే లేదు. . మోదీ పాలన లో ప్రజల అవసరాలు.. రైతులు..మహిళా..యువత ఉద్యోగాలపై చర్చ లేదు. స్వాతంత్రం కోసం ఆస్తి...ప్రాణాలు దారాదత్తం చేసిన నెహ్రూ ను టార్గెట్ చేసి పని చేస్తుంది బీజేపీ . వందేమాతరం పై చర్చ లో ప్రియాంక గాంధీ ధీటుగా సమాధానం చెప్పింది నెహ్రూ ఐపోయింది... ఇప్పుడు మహాత్మా గాంధీ వరకు వచ్చారుమహాత్మా గాంధీ ఉన్నప్పుడు పుట్టని వాళ్ళు ఆయన మీద.. నెహ్రూ మీద మాట్లాడుతున్నారు. దేశ ప్రజలు ఆలోచన చేయండి. 1930 లో నే ఉప్పు సత్యాగ్రహం చేసిన గాంధీ గురించి.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పుట్టిన మోడీ..అమిత్ షా లు మాట్లాడుతున్నారుమోదీ..అమిత్ షా లు నెహ్రు..గాంధీ నీ టార్గెట్ చేస్తూ రాజకీయాల్లో విల్లా పేర్లు వినపడకుండా చేయాలని చూస్తున్నారు ఇంత నీచమైన ఆలోచన ఇదిమూడు సార్లు ప్రజలు సేవ చేస్తారు అని ఓట్లేస్తే.. మోడీ అమిత్ షా.. నెహ్రూ..గాంధీ లను టార్గెట్ చేస్తున్నారు. ఇందుకా మీకు అధికారం ఇచ్చింది12 ఏండ్లు జైలు జీవితం గడిపిన వ్యక్తి నెహ్రూ మీ లెక్క వాళ్ళు క్రిమినల్స్ కాదు ఒక్క రోజు జైల్లో ఉండాలి అంటేనే కాళ్ళు..చేతులు వణుకుతాయి ఇంత స్వేచ్ఛగా మూడు సార్లు మోడీ ప్రధాని అయ్యావు అంటే.. గాంధీ కుటుంబం..అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారమే .వాళ్ళు తెచ్చిన చట్టాలు..న్యాయ వ్యవస్థ తోనే దేశాన్ని ఏలుతున్నావు1930 లోనే గాంధీ..రఘుపతి రాఘవ రాజారాం..పతిత పావన సీతారాం అని సత్యగ్రహం మొదలు పెట్టారు.గాంధీ రాముడి గురించి చెప్పిన నాడు.. మోడీ..అమిత్ షా పుట్టలేదుబీజేపీ ఎక్కడిది..స్వతంత్ర ఉద్యమంలో వాళ్ళ పాత్ర లేదు. నెహ్రూ..గాంధీ లను టార్గెట్ చేయండి అని అధికారం ఇచ్చారా మోడీ నీకు . ప్రజలను ఏకం చేయడానికి గాంధీ రాముడి పేరు వాడారు కానీ బీజేపీ దేశ ప్రజల్ని విభజించడం కోసం రాముడి పేరు వాడుతున్నారు . రాముడి పేరుతో మూడో సారి అధికారంలోకి వచ్చారు మోదీ. 15 లక్షలు పేదల అకౌంట్ లో వేస్తా అన్నారు.. వేశాడా దీని మీద పార్లమెంట్ లో చర్చ పెట్టాడా మోడీ . ప్రజలను ఏకం చేయడానికి గాంధీ రాముడి పేరు వాడారు కానీ బీజేపీ దేశ ప్రజల్ని విభజించడం కోసం రాముడి పేరు వాడుతున్నారు . రాముడి పేరుతో మూడో సారి అధికారంలోకి వచ్చారు మోదీ. 15 లక్షలు పేదల అకౌంట్ లో వేస్తా అన్నారు.. వేశాడా దీని మీద పార్లమెంట్ లో చర్చ పెట్టాడా మోడీమహాత్మా గాంధీ ఐడియాలజీ మీదనే ప్రపంచం అంత నడుస్తుంది రాహుల్ గాంధీ.. నెహ్రూ..గాంధీ కుటుంబాలను టార్గెట్ చేయడమేనా..? 33 కోట్ల కుటుంబాలు 8 కోట్ల కుటుంబాలు ఉపాధి హామీతో ఉపాధి పొందుతున్నారు . గాంధీ పేరు కూడా వినలేకపోతన్నారా..?బీజేపీ నాయకులకు ఈర్ష్య గాంధీ కుటుంబం అన్నా.. గాంధీ అన్నా అసూయ సంగారెడ్డి లో త్వరలో సభనెహ్రూ..గాంధీ లపై మోదీ కుట్ర పై నిరసనగా సభ పెడతా లక్ష మందితో సభ.. తేదీ త్వరలో ప్రకటిస్తా అని ఆయన అన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పస్ట్..!

**చిలప్ చెడ్, మేజర్ న్యూస్ :**



మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో చిలప్ చెడ్ మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో 9గ్రామ పంచాయతీ లను బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థులు గెలుపొందారు. 8గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులు విజయం సాదించారు. మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలలో గెలుపొందిన సర్పంచ్ లు గ్రామం చీలంపల్లి - రాజేంద్ర రెడ్డి (కాంగ్రెస్), గ్రామం బద్రియతాండ రామవత్ కుయు (బిఆర్ఎస్), గాన్య తాండ నీల (బిఆర్ఎస్), రహీంగుడెం తాండ (కాంగ్రెస్), సోమ్లా తాండ లావణ్య (బిఆర్ఎస్), అంతారం పంబల్ల భాగ్యలక్ష్మి (బిఆర్ఎస్), చందూరు శేషాద్రి (కాంగ్రెస్), చిలప్ చెడ్ అనిల్ కుమార్ (బిఆర్ఎస్), చిట్కూల్ రాములు (కాంగ్రెస్), గౌతపూర్ బలవంత్ రెడ్డి (బిఆర్ఎస్), రోహ్య తాండ కోట్ల దుర్గ (బిఆర్ఎస్), సోమక్కపేట దుర్గ చలం (కాంగ్రెస్), అజ్జమర్రి యశోద (కాంగ్రెస్), బండపోతుగల్ లక్ష్మీ (కాంగ్రెస్), పైజాబాద్ రాములు (బిఆర్ఎస్), గంగారం సుదీర్ రెడ్డి (కాంగ్రెస్), జగ్గంపేట శ్రావంతి (కాంగ్రెస్) వివిధ పార్టీలు బలపరచిన అభ్యర్థులు విజయం సాధించారు.

## ముగిసిన జంగంపేట రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాలు

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని జంగంపేట శివారులోని వ్యవసాయ క్షేత్రాల్లో వెలసిన రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలు బుధవారంతో ఘనంగా ముగిశాయి. వార్షికోత్సవ వేడుకలలో భాగంగా చివరి రోజు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.ఈ సందర్భంగా భక్తులు అమ్మవారినీ భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున దర్శించుకుని మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చేసినట్టు ఆలయ పూజారి శ్రీనివాస్ తెలిపారు.

## ప్రమాణ స్వీకారానికి ముందే... పనుల బిల్లుల హడావిడి?

(మొదటి పేజీ తరువాయి..)

వ్యక్తమవుతున్నాయి. వాస్తవంగా ఎన్ని పనులు పూర్తయ్యాయి? ఎన్ని పనులు పెండింగ్‌లో ఉన్నాయి? వాటికి తగిన బిల్లులు వచ్చాయా లేదా అన్న ప్రశ్నలు గ్రామస్థాయిలో చర్చనీయాంశంగా మారాయి.తమకు అనుకూలంగా లేని అభ్యర్థులు సర్పంచులుగా గెలవడంతో, కొందరు మాజీ పాలకులు సంబంధిత శాఖల ఏఈలతో కలిసి ప్రమాణ స్వీకారం లోపే పనుల ఎంబీలను రికార్డు చేయిస్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. వాస్తవంగా చేయని పనులను కూడా చేశామంటూ రికార్డుల్లో చూపిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.నూతన సర్పంచుల సమక్షంలోనే బిల్లులు .కావాలిగ్రామాల్లో ఏ పనులు చేసినా, నూతన సర్పంచులు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాతే వాటి ఎంబీలు, బిల్లులు వారి సమక్షంలోనే జరగాలన్న డిమాండ్ వినిపిస్తోంది. అలా కాకుండా పాత పాలకులు తమకు అనుకూలంగా లేని గ్రామాల్లో పనులు చేశామంటూ ఎంబి లు చేయించుకుంటే పారదర్శకత దెబ్బతింటుందని నూతన సర్పంచులు అభిప్రాయపడుతున్నారు.చేయని పనులకు ఎంబీలు చేస్తే ఇబ్బందులే,?చేయని పనులకు ఎంబీలు చేసి బిల్లులు పొందే ప్రయత్నాలు జరిగితే సంబంధిత అధికారులకు కూడా ఇబ్బందులు తప్పవని హెచ్చరికలు వినిపిస్తున్నాయి. వాస్తవంగా పనులు జరిగితే పకడ్బందీగా చర్చించి, పారదర్శకంగా నిర్వహించినపుడే బిల్లులు మంజూరవుతాయని, లేనిపక్షంలో భవిష్యత్‌లో వివాదాలు తలెత్తే అవకాశం ఉందని నూతన సర్పంచులు పరస్పరం చర్చించుకుంటున్నారు

## హెచ్ఆర్ఏ అమలుకు కృషి చేయాలి

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం, గడ్డపోతారం, మున్సిపాలిటీల పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు 24 శాతం హెచ్ఆర్ఏ మంజూరు చేయాలని కోరుతూ పిఆర్టీయు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుధవారం జిల్లా అధ్యక్షుడు మానేయ్యను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఎనిమిది కిలోమీటర్ల పరిధిలో ఉన్న పాఠశాలలకు హెచ్ఆర్ఏ మంజూరు చేయించేలా కలెక్టర్ తో మాట్లాడి ఉపాధ్యాయులకు ప్రయోజనం చేకూర్చాలని జిల్లా అధ్యక్షుడిని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిని ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిన్నారం మండల అధ్యక్ష కార్యదర్శులు అనిల్ కుమార్, పవన్, రాజు ,పిఆర్టీయు సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి ఎమ్మెల్యే ముందడుగు....

**పారిశుద్ధ్య కార్మికులకు అండగా ఎమ్మెల్యే..**
**యూనిఫామ్ పంపిణీ తో కార్మికుల్లో వర్షం...**
**త్వరలో 15 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం...**
**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి...**





**పటాన్ చేరు మేజర్ న్యూస్**

నూతనంగా ఏర్పడిన ఇంద్రేశం మున్సిపాలిటీ అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న 56 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఎమ్మెల్యే గూడెం మైపాల్ రెడ్డి చేతులమీదుగా యూనిఫామ్ అందజేశారు. అనంతరం ఆరు గ్రామాలకు చెత్త సేకరణ రిక్షాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇంద్రేశం మున్సిపాలిటీ అభివృద్ధికి అండగా ఉంటానని ఆయన అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్ లను అందజేశా అని తెలిపారు. గ్రామాలకు చెత్త సేకరణ రిక్షాలను పంపిణీ చేసాం అని తెలిపారు. పారిశుద్ధ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. త్వరలో 15 కోట్లతో అన్వేషం మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన తెలిపారు.మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు.ప్రజల సహకారంతో మున్సిపాలిటీ ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకోవడంతోపాటు ఆస్తులు భూముల విలువలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, డి ఈ వెంకటరమణ, సీఐ వినాయక రెడ్డి ,మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన నూతన సర్పంచ్ లు




**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని తన పూర్తి మద్దతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు... ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన ఇరిగిపల్లి గ్రామ సర్పంచ్ సుప్రియ – సందీప్, గుంతపల్లి సర్పంచ్ అనంత రెడ్డి లు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిశారు...ఎమ్మెల్యే వారికి శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్ఛంతో సత్కరిచి శుభాకాంక్షలు తెలిపారు... గ్రామల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు...బిఆర్ఎస్ పాలనలో గ్రామ పంచాయతీలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని గుర్తు చేశారు... రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమని ధీమా వ్యక్తం చేశారు... ఈ కార్యక్రమంలో మాజీ %CDC% విజేందర్ రెడ్డి ఆర్.వెంకటేశ్వర్లు, పీ.నర్సింలు ,మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, సందీప్, జలంధర్ , పంచాయతీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ప్రత్యేక కృషి..

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తమ సర్వీస్ కాలంలో ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించారని తెలిపారు.పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధిలోను వారి సూచనలు కీలకమని ఆయన అన్నారు. పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. పెన్షనర్ల సంక్షేమానికి ప్రభుత్వం దృష్టి సాధించేలా ప్రయత్నం చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు రాంరెడ్డి రాములు పోచయ్య రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# శబరిమలైకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

## గురుస్వామి చిట్టిబాబు ఆధ్వర్యంలో మహా అన్నదానం



**అందోల్ మేజర్ న్యూస్:**

జోగిపేట పట్టణానికి చెందిన 70 మంది అయ్యప్ప స్వాములు శబరిమలై యాత్రకు బుధవారం తరలివెళ్లారు. స్థానిక అయ్యప్ప దేవాలయంలో స్వాములకు గురుస్వామి దేవరశెట్టి సంతోష్‌కుమార్ అధ్వర్యంలో స్వాములకు ఇరుముడిలు కట్టారు. అనంతరం గురుస్వామి చిట్టిబాబు ఆధ్వర్యంలో పడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు ముదిరాజ్ ఆధ్వర్యంలో సుమారుగా 2వేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అయ్యప్ప స్వాములతో పాటు మహిళలు, భక్తులు వేల సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వాముల ఆశీర్వాదం పొందారు. 21వ సారి మాల ధరించిన సంతోష్‌కుమార్‌కు అయ్యప్ప స్వాములు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీఆర్టీయు అధ్యక్షుడు ఎ.మాణయ్య, మాజీ సర్పంచ్ ఎస్.కృష్ణారెడ్డి, సంగుపేట సర్పంచ్ రాంచెంద్రారెడ్డి, ఇటిక్యాల సర్పంచ్ స్వప్న సురేందర్‌గౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అంశంలో స్పీకర్ స్పష్టమైన నిర్ణయం....

## ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి స్పీకర్ క్లీన్ చిట్....



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కీలకతీర్పు వెలువరించారు.ఐదు మంది ఎమ్మెల్యేల బిఆర్ఎస్ వేసిన అనర్హత పిటిషన్ లను స్పీకర్ తోసిపుచ్చారు..బిఆర్ఎస్ నుంచి, కాంగ్రెస్ లోకి మారిన ఎమ్మెల్యేలపై దాఖలైన (అనర్హత) పిటిషన్లపై బుధవారం స్పీకర్ నిర్ణయం. వారు పార్టీ ఫిరాయించినట్లు ఆధారాలు లేవని స్పష్టం చేశారు. సంబంధిత ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చారు. ఆరోపణలు నిరాధారమని స్పీకర్ స్పష్టం చేశారు. అనర్హత చర్యలు అవసరం లేదని తేల్చి చెప్పిన స్పీకర్,ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, తెల్లం వెంకటరావు, ప్రకాష్ గౌడ్, గాంధీ, బండ్ల కృష్ణమోహన్లకు ల పై ఉన్న ఆరోపణలు కొట్టివేస్తూ బుధవారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ క్లీన్ చిట్ ఇచ్చారు.


# పాంపాడ్ గ్రామ టిఆర్ఎస్ సర్పంచ్ గా మనోహర్ రావు పాటిల్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని పాంపాడ్ గ్రామ సర్పంచ్ గా మనోహర్ రావు పాటిల్ ఘనంగా విజయం సాధించారు 42 ఓట్ల మెజారిటీతో ఆయన విజయం సాధించడం జరిగింది అని తెలిపారు నాకు ఓటేసి గెలిపించిన పాంపాడ్ గ్రామ ప్రజలందరికీ హృదయ పూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్షమని స్పష్టం చేశారు గ్రామ ప్రజల పూర్తి సహకారంతో గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు మా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపిస్తానని ఆయన తెలిపారు

# పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి





## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**రామచంద్రాపురం మేజర్ న్యూస్**

పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జాతీయ పెన్షనర్ల దినోత్సవం పురస్కరించుకొని.. బుధవారం రామచంద్రపురం డివిజన్ పరిధిలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రామచంద్రాపురం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తమ సర్వీసు కాలంలో ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలోనూ వారి సూచనలు కీలకమని తెలిపారు. పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నాగేష్, పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు, తదితరులు పాల్గొన్నారు.



# గుంతపల్లి సర్పంచ్ అనంత్ రెడ్డి 2.0

## రెండోసారి గెలుపుతో అభివృద్ధికి నాంది

**కొండాపూర్ మేజర్ న్యూస్**




గుంతపల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో పడమటి అనంత్ రెడ్డి రెండోసారి సర్పంచ్‌గా ఎన్నిక కావడం విశేషం. గతంలో తల్లి సర్పంచ్‌గా సేవలందించిన అనంత్ రెడ్డి, తాజాగా మళ్లీ ప్రజల విశ్వాసాన్ని పొందారు. ఎన్నిక అనంతరం బుధవారం తహసిల్దార్ అశోక్, ఎంపీడీవో సౌమ్యశ్రీలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి అధికారుల సహకారం కోరిన అనంత్ రెడ్డి, రెవెన్యూ సమస్యల పరిష్కారంపై చర్చించారు. అధికారులు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సూచిస్తూ, గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజు, సూపరింటెండెంట్ వేణుగోపాల్ ప్రెస్ కమిటీ అధ్యక్షులు పట్నం రాజు పాల్గొన్నారు.

# నల్లంపల్లి గ్రామ టిఆర్ఎస్ సర్పంచ్ గా రాధిక ఏసయ్య

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని నల్లంపల్లి గ్రామ సర్పంచ్ గా రాధిక ఏసయ్య ఘనంగా విజయం సాధించారు 133 ఓట్ల భారీ మెజారిటీతో వారు విజయం సాధించడం జరిగింది అని తెలిపారు నాకు ఓటేసి గెలిపించిన నల్లంపల్లి గ్రామ ప్రజలందరికీ హృదయ పూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్మని స్పష్టం చేశారు గ్రామ ప్రజల పూర్తి సహకారంతో గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు మా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపిస్తానని వారు తెలిపారు

# సంగాపూర్ గ్రామ సర్పంచ్ గా మమత వెంకట్ రెడ్డి

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని సంగాపూర్ గ్రామ సర్పంచ్ గా మమత వెంకట్ రెడ్డి ఘనంగా విజయం సాధించారు 193 ఓట్ల భారీ మెజారిటీతో వారు విజయం సాధించడం జరిగింది అని తెలిపారు నాకు ఓటేసి గెలిపించిన సంగాపూర్ గ్రామ ప్రజలందరికీ హృదయ పూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందని తెలిపారు మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి పూర్తి సహకారంతో మా గ్రామాన్ని విడతల వారిగా గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకుంటూ సమస్యలు అభివృద్ధే తన ప్రధాన లక్ష్మని స్పష్టం చేశారు గ్రామ ప్రజల పూర్తి సహకారంతో గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు మా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపిస్తానని వారు తెలిపారు

# రాయిపల్లి గ్రామ టిఆర్ఎస్ సర్పంచ్ గా బస్వరాజ్ పటేల్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని చేర్ల రాయిపల్లి గ్రామ సర్పంచ్ గా బస్వరాజ్ రాజ్ పటేల్ ఘనంగా విజయం సాధించారు 335.ఓట్ల భారీ మెజారిటీతో వారు విజయం సాధించడం జరిగింది అని తెలిపారు నాకు ఓటేసి గెలిపించిన మా గ్రామ ప్రజలందరికీ హృదయ పూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు మలిదశ ఉద్యమ కారుడైన నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలను అవసరాలను తీర్చే బస్వరాజ్ పటేల్ గారి సేవలను గుర్తించిన ప్రజలు గ్రామ సర్పంచ్ గా పట్టం కట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్మని స్పష్టం చేశారు గ్రామ ప్రజల పూర్తి సహకారంతో గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు మా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపిస్తానని వారు తెలిపారు



# ఇందూర్ గ్రామ టిఆర్ఎస్ సర్పంచ్ గా మునిపల్లి మొగులయ్య

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస**

మండలంలోని ఇందూర్ గ్రామ సర్పంచ్ గా ఘనంగా విజయం సాధించారు 180 ఓట్ల భారీ మెజారిటీతో వారు విజయం సాధించడం జరిగింది అని తెలిపారు నాకు ఓటేసి గెలిపించిన ఇందూర్ గ్రామ ప్రజలందరికీ హృదయ పూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్మాని స్పష్టం చేశారు గ్రామ ప్రజల పూర్తి సహకారంతో గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు మా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో నడిపిస్తానని వారు తెలిపారు

# ప్రజాసేవే పరమావధిగా పనిచేయాలి

## బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



**జిన్నారం మేజర్ న్యూస్:** ప్రజా సేవే పరమావధిగా పనిచేయాలని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు,బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా గోపాల్ పేట మండలం చెన్నూరు గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు ఇటీవల సర్పంచ్'గా గెలిచిన శారద సురేష్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచి శారదా సురేష్'ను చంద్రారెడ్డి కాంగ్రెస్ నాయకులతో ఘనంగా సన్మానించారు. గెలుపు పై హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. గెలిచిన విధంగానే ప్రజాసేవలో మమేకం అవ్వాలన్నారు. సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. గెలుపుతో బాధ్యత పెరుగుతుందన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ మరిన్ని పదవులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మాజీ జడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కార్మిక నాయకులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ పి.లక్ష్మా రెడ్డి, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చంద్రయ్య, వెంకటయ్య, నారాయణ రావు, మాజీ ఎంపీటీసీ రాజు, యువజన నాయకులు ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమం

**రామాయంపేట మేజర్ న్యూస్**




నిజాంపేట మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో బుధవారం గురుస్వాములు బజార్ రంజిత్ గౌడ్, కృష్ణమూర్తి,యాదగౌడ్, ల ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 41 రోజులు అయ్యప్ప స్వాములు కటోర ఉపవాస దీక్షలను పూర్తిచేసుకుని అయ్యప్ప స్వామి వారికి ధూప దీప నైవేద్యాలను సమర్పించి ఇరుముడితో శబరి యాత్ర బయలుదేరమన్నారు. ఆ హరిహర పుత్రుని అయ్యప్ప స్వామి కృపతో గ్రామ ప్రజలు అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నామన్నారు అనంతరం అయ్యప్ప స్వాములు అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి శోభయాత్రగా ఇరుముడితో శబరి కొండ హరిహరపుత్ర దర్శన భాగ్యం కొరకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పెద్ద పైడి నవీన్ రెడ్డి, వీరమల్లు బాలకృష్ణ, నాయిని వెంకటేశం, కల్వకుంట సర్పంచ్ అందే కొండల్ రెడ్డి, బాల్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి,రామచంద్రం,ధనంజయ, నరేష్ గౌడ్,కృష్ణ కాంత్, శ్రావణ్,సతీష్, హరి, నవీన్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కి నిరంతర కృషి

**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్**

గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేటలో కాంగ్రెస్ నాయకులు మురళి పంతులు నివాసంలో పెద్ద శంకరంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన ఉప సర్పంచ్ రాజుతో పాటు 12 మంది వార్డు సభ్యులను పూలమాలలు శాలువాలతో సన్మానించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద శంకరంపేట మండల పరిధిలోని ఆయా గ్రామాల అభివృద్ధికి నిరంతరం పాటుపడతాం అన్నారు.. పెద్ద శంకరంపేట పట్టణ అభివృద్ధికి సైతం అందరూ కలిసి కృషి చేయాలి అన్నారు.. పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నారా గౌడ్. మురళీ పంతులు. ఆయా గ్రామాల నూతన సర్పంచులు. నాయకులు పెరుమాండ్లు గౌడ్. కుమార్. సంగమేశ్వర్. సుభాష్. బాసడా రాజు. సుభాష్ గౌడ్.. ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...



# పేటలో ఘనంగా పెన్షనర్స్ డే.

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**



స్థానిక రిటైర్డు ఉద్యోగుల కార్యాలయంలో పెన్షనర్ల(రిటైర్డు ఉద్యోగుల) దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షనర్ల కోసం పోరాటం చేసిన డీఎస్.నకార చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. రిటైర్డు ఉద్యోగుల మండల సంఘం అధ్యక్షుడు సాంబయ్యగారి నర్సింలు మాట్లాడుతూ రిటైర్డు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అందరూ కలిసి పోరాటం చేయాలన్నారు. అనంతరం ఇటీవల పేట సర్పంచ్గా గెలుపొందిన జంగం రేణుకాశ్రీనివాస్తో పాటు ఉపసర్పంచ్ రాజుగౌడ్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డు ఉద్యోగులు మోహన్. పురుషోత్తం, నారాయణ, సుభాష్. అంజయ్య తదితరులున్నారు.



# ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు.

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో ముందస్తు సెమీ క్రిస్మస్ వేడుకలను. ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ఫాస్టర్ దేవవరం ఏసుక్రీస్తు జననం, పునరుత్థాన వేడుకలు, ఆయన చూపిన సన్మార్గంపై వివరించి భోధనలు నిర్వహించారు. సభ్యులు నిర్వహించిన క్రిస్మస్ నాటిక అందరిని ఆకట్టుకుంది. ఆయా గ్రామాల నుండి వచ్చిన భక్తులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కార్యక్రమంలో సభ్యులు శైలజావాకర్, పద్మారావు. అనంతరావు, భూషణం, పౌల్, భూమయ్య, సుమంగళ తదితరులున్నారు.

# అదనపు గదులు లేక చెట్ల కిందనే విద్యాబోధన

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో అదనపు గదులు లేక విద్యార్థులు చెట్ల కిందనే విద్యాబోధన అందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూతన గదులకు నిధులు మంజూరై ప్రోసిడింగ్ లెటర్ రావడం దానికి సంబంధించిన కాంట్రాక్టర్ వచ్చి భూమి పూజ చేపట్టడం జరిగింది. అలాగే నూతన భవన పనులు ప్రారంభించేందుకు ఉన్న కాస్త పాతగా ఉన్నటువంటి రేకుల షెడ్లను కూలగొట్టడం జరిగింది. అంతలోనే బిఆర్ఎస్ అధికారం పోవడం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఉన్న కాస్త నిధులు విడుదల కాకపోవడంతో సదర్ కాంట్రాక్టర్ పనులు వదిలేసి వెళ్లిపోవడంతో గదులు లేక విద్యార్థులు చెట్ల కింద కూర్చునే పరిస్థితి ఏర్పడింది.ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి పాఠశాలకు అదనపు గదులు మంజూరయ్యేలా చూడాలని విద్యార్థులు తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.




# కుకునూరుపల్లి మండలంలో బిఆర్ఎస్ మద్దదారుల సర్పంచుల ఆధిపత్యం....

## 11 బిఆర్ఎస్ సర్పంచులు
## 2 స్వతంత్ర అభ్యర్థులు ఒక్కటి కాంగ్రెస్......

**కుకునూర్‌పల్లి/మేజర్ న్యూస్..**
మండలంలో జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినాయి. మండలంలోని వివిధ గ్రామాల్లో అభ్యర్థులు గెలుపొందుతూ ప్రజల మద్దతు పొందినారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఆధిపత్యం కొనసాగించగా కాంగ్రెస్ పార్టీతో పాటు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. గెలుపొందిన సర్పంచుల వివరాలు ఈ విధంగా ఉన్నయి....కుకునూర్‌పల్లి గ్రామంలో మల్లం కనకవ్వ ఐలయ్య బిఆర్ఎస్ .ముద్దపూర్ గ్రామంలో తూం శ్రీకాంత్ స్వతంత్ర.బొబ్బయిపల్లి గ్రామంలో కన్నెమైన సంపత్ బిఆర్ఎస్ కొనాయిపల్లి గ్రామంలో పిట్ల మంజుల కాంగ్రెస్ రాయవరం గ్రామంలో బుడిదా రమేష్ గౌడ్ బిఆర్ఎస్ విజయం సాధించినారు.ఎల్లాయగూడెం గ్రామంలో సున్నం సుదర్శన్ బిఆర్ఎస్ .పిటి వెంకటాపూర్ గ్రామంలో దబ్బేట భాస్కర్.స్వతంత్ర అభ్యర్థి రామచంద్రాపురం గ్రామంలో రెడ్డమైన రాధిక బిఆర్ఎస్ తరఫున ఏకగ్రీవంగా గెలుపొందినారు.మాత్‌పల్లి గ్రామంలో బచ్చలి శ్రీలత మైపాల్ బిఆర్ఎస్ మంగోల్ గ్రామంలో దమ్మక్కపల్లి బిఆర్ఎస్ తిప్పారం గ్రామంలో ఆకుల భద్రప్ప బిఆర్ఎస్ .మెదిన్‌పూర్ గ్రామంలో బుర్గు మధుమోహన్ బిఆర్ఎస్.లకుడారం గ్రామంలో చిక్కుడు శిల్ప నర్సింలు బిఆర్ఎస్ చిన్న కిష్టాపూర్ గ్రామంలో సోమి రేణుక బిఆర్ఎస్. గెలుపొందినారు.

## నూతన సర్పంచ్ కు సన్మానం



**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల పరిధిలోని రాయిపల్లి ( డి)గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన గోవర్ధన్ రెడ్డిని డాక్టర్ చందు ఘనంగా సన్మానించారు. శాలువ పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సర్పంచ్ కు సన్మానం

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**
సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల పరిధిలోని చింతల్ గట్టు గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన విద్యా సాగర్ కు ఘనంగా సన్మానించారు. బుధవారం ఆత్మ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామలింగారెడ్డి, మాజీ ఎంపిటిసి మల్లన్న పాటిల్ లకు శాలువ పాలమాలతో ఘనంగా సన్మానించిన అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగన్న పాటిల్, మామిడ్గి నర్సింలు, సుదీర్ కుమార్, మధు, యాదయ్య, విజయ్, రత్నయ్య, బిచ్చయ్య, రోహిత్, రవికుమార్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సరల వేడుకలు జరుపుకోవాలి

**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**




మాదాపూర్ డిసిపి రితిరాజ్ బుధవారం తెల్లాపూర్ లోని మై హోమ్ అంకురలో తెల్లాపూర్, ఉస్మాన్ నగర్, నల్లగండ్ల, కొల్లూరు ఇతర ప్రాంతాల్లో ఉన్నటువంటి గేటెడ్ కమ్యూనిటీ కార్యవర్గ సభ్యులతో ముఖాముఖి నిర్వహించారు. గేటెడ్ కమ్యూనిటీస్ లో డిసెంబర్ 31న జరుపుకునే పార్టీల గురించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ.. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. నూతన సంవత్సర పార్టీలు చేసుకునే గేటెడ్ కమ్యూనిటీలు డిసెంబర్ 21 లోపల అనుమతికి ఆన్ లైన్ లో అప్లై చేయాలని, సౌండ్ సిస్టంలను 11.30 వరకు అనుమతిస్తామని, ఎలాంటి మారకద్రవ్యాలను వాడవద్దని తెలిపారు. అనంతరం తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు రమణ మాట్లాడుతూ.. తెల్లాపూర్ లో ఉన్నటువంటి లేబర్ క్యాంపులలో తరచుగా పోలీసు వెరిఫికేషన్ చేయాలని, ఈ ప్రాంతంలో ఎక్కువ అవుతున్నటువంటి వైన్ షాపుల వద్ద బహిరంగ మద్యాన్ని సేవించడాన్ని అరికట్టాలని, గేటెడ్ కమ్యూనిటీలలో పనిచేస్తున్నటువంటి పని వాళ్లను కూడా తరచుగా చెక్ చేయాలని దీనికి పోలీసుల సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ ఏసిపి శ్రీనివాస్, కొల్లూరు సీఐ గణేష్ పటేల్, మియాపూర్ సీఐ, చందానగర్, ఆర్సి పురం సీఐలు, మై హోం అంకుర అధ్యక్షులు దినేష్, ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి, 46 గేటెడ్ కమ్యూనిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# న్యాల్కల్ మండలంలో హస్తం హవా..

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**
పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగింది. బుధవారం జరిగిన మూడో విడత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులే అత్యధిక స్థానాల్లో విజయబావుటా ఎగురవేశారు. మండల వ్యాప్తంగా మొత్తం 38 గ్రామ పంచాయతీలకు గాను 3 పంచాయతీలైన రుక్మాపూర్, చీకూర్తి , మరియంపూర్ గ్రామాలు ఏ గగ్రీవం అయిన విషయం అందరికి తెలిసిందే. అయితే మిగిలిన 35 గ్రామపంచాయతీలో గాను ఈనెల 17వ తేదీన ఎన్నికలు జరిగాయి. ఇందులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు 22మంది గెలుపొందారు. ఇందులో 2ఏకగ్రీవ మయ్యాయి. మొత్తం 24మంది సర్పంచులుగా ఎన్నికయ్యారు. కాగా కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సీట్లను సాధించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అధికార పార్టీ తన పట్టును నిలుపుకున్నట్లయింది. మరోవైపు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి కూడా 11మంది సర్పంచులు గెలుపొంది తన పట్టు సాధించుకుంది. ఇదిలా ఉండగా రెండు గ్రామాల్లో జనరల్ సర్పంచ అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. పల్లెల్లో పండుగ..
మూడో విడత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా న్యాల్కల్ మండల్ లోని అన్ని పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొన్నది. బుధవారం నాడు ఎన్నికలు జరుగుతుండడంతో హైదరాబాద్ తోపాటు ఇతర పట్టణాల్లో ఉన్న వారంతా పల్లెలకు చేరుకొని ఎన్నికల అధికారులు నిర్ణయించిన సమయాన్ని ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మూడో విడత ఎన్నికల ఫలితాల్లోనూ కాంగ్రెస్ హవా కొనసాగడంతో పార్టీ నేతల్లో ఉత్సాహం పెరిగింది. అధికార కాంగ్రెస్ ప్రభుత్వంలో బీఆర్ ఎస్ సర్పంచులు గెలుపొందడంతో సంబరాలకు అవద్దులేకుండా పోయాయి. కాగా మండలంలోని అత్నూర్ గ్రామానికి చెందిన మున్నూరు తుల్జమ్మఅనే 103వయస్సు గల వృద్ధురాలు తమ ఓటు హక్కును వినిగించుకుంది. న్యాల్కల్ లో బీఆర్ ఎస్ హ్యాట్రిక్ తెలంగాణ రాష్ట్రంలోనే సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం అతి పెద్ద మండలం. ఇందులో న్యాల్కల్ గ్రామ పంచాయతీ లో 2013 నుంచి వరుసగా మూడు సార్లు బీఆర్ ఎస్ బలపర్చిన అభ్యర్థులు గెలుపొందడంతో హ్యాట్రిక్ సాధించింది. దీంతో న్యాల్కల్ లో బీఆర్ ఎస్ నేతలు సంబరాలు చేసుకున్నారు.

### గెలిచిన సర్పంచులు వీరే..

| గ్రామం | సర్పంచ్ | పార్టీ |
|---|---|---|
| హుమ్నాపూర్ | మేకల చంద్రు | బీఆర్ ఎస్ |
| కాకిజన్వాడ | కుడుముల లక్ష్మారెడ్డి | కాంగ్రెస్ |
| అత్నూర్ | అర్చన పటేల్ | స్వతంత్ర |
| తాటిపల్లి | మ్యాతరి రబిక | కాంగ్రెస్ |
| గణేష్ పూర్ | మంజుల | కాంగ్రెస్ |
| శంషల్లాపూర్ | అశ్విని పటేల్ | కాంగ్రెస్ |
| మల్గి | మొల్లవాలి అమినాబి | కాంగ్రెస్ |
| రాఘవపూర్ | విజేందర్ రావు | బీఆర్ ఎస్ |
| ముర్తుజాపూర్ | నాగమ్మ | స్వతంత్ర |
| హుస్సేనగర్ | జానబాయి | కాంగ్రెస్ |
| అమిరాబాద్ | వైద్యనాథ్ | కాంగ్రెస్ |
| చినిగేపల్లి | సుధాకర్ | కాంగ్రెస్ |
| చాల్కి | జనార్దన్ రెడ్డి | కాంగ్రెస్ |
| న్యాల్కల్ | జ్యోతిలక్ష్మి | బీఆర్ ఎస్ |
| బసంత్ పూర్ | బి. విజయలక్ష్మి | కాంగ్రెస్ |
| కలిబేమల్ | శివకుమార్ | బీఆర్ ఎస్ |
| మిర్జాపూర్ - ఎన్ | అక్కమ్మ | కాంగ్రెస్ |
| రత్నాపూర్ | పవిత్ర | బీఆర్ ఎస్ |
| న్యాంతాబాద్ | శ్రీకాంత్ రెడ్డి | బీఆర్ ఎస్ |
| హద్నూర్ | మతంశెట్టి ప్రవీణ్ కుమార్ | బీఆర్ ఎస్ |
| కలీల్ పూర్ | బేలూరి వెంకటేశం | కాంగ్రెస్ |
| డప్పూర్ | బుర్జు జగదాంబ | కాంగ్రెస్ |

| గ్రామం | సర్పంచ్ | పార్టీ |
|---|---|---|
| ఇబ్రహీంపూర్ | అశోక్ పటేల్ | బీఆర్ ఎస్ |
| రాంతీర్ధ్ | శ్రీనివాస్ రెడ్డి | కాంగ్రెస్ |
| హుస్సెల్లి | రేవంత్ కుమార్ | కాంగ్రెస్ |
| ముంగి | బుర్రి అరుణ | కాంగ్రెస్ |
| గుంజెటి | దెశెట్టి | బీఆర్ ఎస్ |
| మామిడ్గి | చింతల్ జగన్నాథ్ రెడ్డి | కాంగ్రెస్ |
| గంగ్వార్ | శివకుమార్ | కాంగ్రెస్ |
| మిర్జాపూర్ - | బి నిర్మల | కాంగ్రెస్ |
| రేజింతల్ | కుడుముల ఉమరాణి | బీఆర్ ఎస్ |
| మెటల్ కుంట | విజయలక్ష్మి | కాంగ్రెస్ |
| రాజోల | వెంకట్రావు పాటిల్ | బీఆర్ ఎస్ |
| టేకూర్ | సంగీత | కాంగ్రెస్ |
| వడ్డి | బోజగొండ సరస్వతి | కాంగ్రెస్ |

### ఏకగ్రీవాలు ఇవే..

| | | |
|---|---|---|
| రుక్మాపూర్ | పవార్ సురేష్ | జనరల్ |
| మరయంపూర్ | నాగేశ్వరి | జనరల్ |
| చీకూర్తి | రమేష్ యాదవ్ | కాంగ్రెస్ |

# తలసేమియాను ఐక్యంగా తరిమికొడదాం



- తపస్య కళాశాల ఆధ్వర్యంలో మెగా బ్లడ్ క్యాంప్
- దాదాపు 100 మంది విద్యార్థులు, తల్లిదండ్రుల రక్తదానం
- వరుసగా నాలుగవ సంవత్సరం నిర్వహణ
- బ్లడ్ క్యాంప్ ప్రారంభించిన డీజీఎం కృష్ణమూర్తి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నారాయణగూడ తపస్య కళాశాల, మహావీర్ ఇంటర్నేషనల్ తెలంగాణ సంయుక్తా ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీజీఎం కృష్ణమూర్తి , కళాశాల ప్రిన్సిపల్ రమా రవీందర్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం డీజీఎం మాట్లాడుతూ, తల సేమియా.. సికిల్ సిల్ ఎనీమియాపై ప్రజలకు అవగాహన ఉండాలని అన్నారు. ప్రతి సంవత్సరం 12 నుంచి 15 వేల మంది తల సేమియా రోగంతో పుడుతున్నారని అన్నారు. భవిష్యత్తు తరాలను రక్షించుకునేందుకు మనమందరం ఐక్యంగా తల సేమియాను సమాజం నుంచి పారదొలాలని పిలుపునిచ్చారు. ఈ వ్యాధి నిర్మూలనకు బ్లడ్ రిలేషన్ ఉన్న వ్యక్తుల మధ్య వివాహాలను నిర్మూలించడమే ప్రధాన మార్గంగా సూచించారు. ప్రతి ఒక్కరూ హెచ్ బి ఏ 2 టెస్టును వివాహానికి ముందు లేదా ప్రెగ్నెన్సీ ప్లానింగ్ ముందు తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. దీని ద్వారా పుట్టబోయే భవిష్యత్ తరాలను ఈ వ్యాధి నుంచి కాపాడుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. తమ కళాశాల ఆధ్వర్యంలో వరుసగా నాలుగవ ఏడాది తల సేమియా బాధితులకు అండగా ఉండేందుకు రక్తదానాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు డొనేట్ చేస్తున్నారని చెప్పారు. తమ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు చదువులే కాకుండా సమాజ హితమైన కార్యక్రమాలలోను పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. తమ క్యాంపస్ నుంచి దాదాపు 100 మంది రక్తాన్ని దానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అమర్జిత్ కౌర్, కృష్ణారెడ్డి ,యాక్టివిటీస్ ఇంచార్జ్ సరితా మంగి, ఏవో సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.




# సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోండి

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అనారోగ్యంతో బాధప డుతు న్న నిరుపేదలు 'సీఎంఆర్ ఎఫ్' ను సద్వినియోగం చేసుకో వాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. నేరేడ్ మెట్ డివిజన్‌కు చెందిన జానకి దేవికి రూ. 4,00,000, వినాయక్ నగర్ డివిజన్‌కు చెందిన శరణ్య కు రూ.40,000 మంజూరైనాయి. సంబంధిత సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి పత్రాలను బుధవారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీని యర్ నాయకులు బద్దం పరశురాంరెడ్డి, రావుల అంజయ్య, తులసి సురేష్, ఫరీద్, కరీం, చందు, ఎంఆర్ శీను, సంపత్ యాదవ్, పేపర్ శీను, అరుణ్ సాయి, శివగౌడ్, జేకే సాయి గౌడ్, పరమేష్, నవీన్ రాజ్, నరేష్ గౌడ్, అవినాష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# మౌలాలి డివిజన్‌ను రెండు డివిజన్‌లుగా విభజించాలి : బీఆర్ఎస్ పార్టీ డిమాండ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : జనాభా ప్రాతిపదికన మౌలాలి డివిజన్ ను రెండు డివిజన్ లుగా విభజించాలని బీఆ ర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. బుధవారం ఆ పార్టీ మౌలాలి డివిజన్ మాజీ అధ్యక్షుడు, తెలంగా ణ ఉద్యమకారుడు మోనార్ భాగ్యానంద్ రావు, మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షుడు ఆదినారాయణ, డివిజన్ ఉపాధ్యక్షులు బుద్ధి నర్సింగ్ రావు, గౌలీకర్ దినేష్ కుమార్, మైనా రిటి నేత నవాబ్, రోలెక్స్ గణేష్ తదితరులు మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో అధికా రులను కలిసి, డీలిమిటేషన్ పై తమ అభ్యం తరం వ్యక్తం చేస్తూ వినతిపత్రం అందజేశా రు. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడు తూ మల్కాజి గిరి నియోజకవర్గంలో సమా న జనాభా, సమాన ఓటర్ల ప్రాతిపదికన వార్డుల విభజ న జరగలేదన్నారు.కొత్త చట్టం ప్రకారం ఒక్కో వార్డుకు 25 వేల నుంచి 30 వేల ఓట్ల వరకు ఉండాలనే నిబంధనలను ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. కానీ దీనికి భిన్నంగా మల్కాజిగిరి సర్కిల్ అధికారులు తమ ఇష్టం వచ్చినట్లుగా డిలిమిటేషన్ చేశా రని వారు విమర్శిం చారు. ఇప్పటికే మౌలాలి 138 డివిజన్ లో సుమారు 60 వేల ఓట్లు, 90 వేల జనాభా ఉందన్నారు. డిలిమిటేషన్ లో భాగంగా ఈ డివిజన్ ను ఒక్క వార్డుగా నిర్ణయించడం అన్యాయమన్నారు. ఆర్టీసీ కాలనీ, ఉల్ఫత్ నగర్, కేసీఆర్ బస్తీ, పీబీ నగ ర్, ఓల్డ్ సఫిల్ గూడ, వెంకటేశ్వరనగర్, భర త్ నగర్, గాంధీనగర్, ఎంజే కాలనీ, గాయత్రీ నగర్, చందాబాగ్, ఎస్ పీ నగర్, ఓల్డ్ మౌలా లి, సాధుల్లానగర్, మౌలాలి దర్గా, కమాన్ బస్తీ, బాగ్ హైదర్ నగర్, యునాని ఆసుపత్రి ఏరియా, ఏపీ హెచ్ బీ కాలనీ, జవహర్ నగర్, హనుమాన్ నగర్ తదితర కాలనీలన్ని కలిపి కొత్తగా మౌలాలి డివిజన్ చేయాలని బీఆర్ ఎస్ నాయకులు కోరారు. మౌలాలి డివిజన్ విడ గొడితే గెలవలేమన్న భయంతో అధికా ర పార్టీ నాయకులు, అధికారులతో కుమ్ము క్కై మౌలాలి డివిజన్ ను విభజించనీయకుండా తమకు అనుకూలంగా డివిజన్ ను పునర్వ్య వస్థీకరించారన్న అనుమానాన్ని వారు వ్యక్తం చేశారు. మౌలాలి, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లను అస్సలు విభజించకుండా యథాతథంగా ఎందుకు ఉంచారని వారు ప్రశ్నించారు. డిలిమిటేషన్ ప్రక్రియలో పారద ర్శకత లోపించిందని, ప్రజాస్వామ్య సూత్రాల కు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకున్నారని విమర్శించారు. వెంటనే ఈ రెండు డివిజన్ లను విభజించి పరిపాలన సౌలభ్యత కోసం ఈ రెండు డివిజన్ ల మధ్య అదనంగా మరో కొత్త డివిజన్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ అంశంపై అధికారులు స్పందించి, డివిజన్ లను విభజించాలని బీఆ ర్ఎస్ నాయకులు సూచించారు.లేని పక్షంలో ప్రజలతో కలిసి బీఆర్ ఎస్ పార్టీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.




# భారతదేశంలో తొలిసారి : డాక్టర్ బాత్రాస్ ద్వారా 'జో డెర్మా' చర్మ పునరుజ్జీవన చికిత్స ప్రారంభం

**హెూమియోపతి , ఎక్సోసోమ్ సాంకేతికతతో వృద్ధాప్య ఛాయలకు చెక్!**




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారత దేశంలో ఆధునిక హెూమియోపతికి మార్గదర్శక సంస్థ అయిన డాక్టర్ బాత్రాస్,చర్మ సంరక్షణ రంగంలో సరికొత్త విప్లవానికి తెరలేపింది. దేశంలోనే మొట్టమొదటి నాన్-ఇంజెక్టబుల్ (సూదులు లేని) ఎక్సోసోమ్-ఆధారిత చికిత్స జో డెర్మా ను ఈరోజు హైదరాబాద్‌లో ప్రారంభించింది. జో డెర్మా ప్రత్యేకతలు: నొప్పిలేని చికిత్స: ఇది నాన్-ఇన్వాసివ్ నాన్-ఇంజెక్టబుల్ పద్ధతి. అంటే ఎటువంటి ఇంజెక్షన్లు లేకుండా చర్మానికి చికిత్స అందిస్తారు. ఎక్సోసోమ్ టెక్నాలజీ: నానో-పరిమాణ కణాలు చర్మం లోతైన పొరల్లోకి వెళ్లి, కణాల స్థాయిలో మరమ్మత్తులు చేస్తాయి. త్వరిత ఫలితాలు: కేవలం మూడు సెషన్లలోనే చర్మం ఆకృతి, టోన్ మరియు దృఢత్వంలో స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. ద్వంద్వ చర్య: ఎక్సోసోమ్‌లు బయటి నుండి చర్మాన్ని బాగు చేస్తే, హెూమియోపతి మందులు లోపలి నుండి హార్మోన్ల అసమతుల్యత మరియు ఒత్తిడి వంటి సమస్యలను పరిష్కరిస్తాయి. శాస్త్రీయ విధానం ఏఐ విశ్లేషణ: ఈ చికిత్సలో పెప్టైడ్స్, హైలురోనిక్ ఆమ్లం మరియు కొల్లాజెన్ వంటి శక్తివంతమైన పదార్థాలను ఉపయోగిస్తారు. ప్రతి రోగికి చికిత్స ప్రారంభించే ముందు ఏఐ (కృత్రిమ మేధ) ఆధారిత చర్మ విశ్లేషణ నిర్వహిస్తారు. దీని ద్వారా చర్మ రంధ్రాలు, పిగ్మెంటేషన్ మరియు వృద్ధాప్య ఛాయలను అంచనా వేసి, వారికి తగినట్లుగా వ్యక్తిగతీకరించిన చికిత్సను వైద్యులు అందిస్తారు. డాక్టర్ అక్షయ్ బాత్రా సందేశం: డాక్టర్ బాత్రాస్ హెల్త్‌కేర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అక్షయ్ బాత్రా మాట్లాడుతూ.. "భారతదేశంలో ఎక్సోసోమ్ ఆధారిత జుట్టు చికిత్సల విజయం తర్వాత, ఇప్పుడు చర్మ పునరుజ్జీవనం కోసం 'జో డెర్మా'ను పరిచయం చేయడం సంతోషంగా ఉంది. కాలుష్యం, ఒత్తిడితో కూడిన నేటి జీవనశైలిలో సురక్షితమైన, దుష్ప్రభావాలు లేని చికిత్సను అందించడమే మా లక్ష్యం" అని తెలిపారు. చికిత్స ముగిసిన తర్వాత, రోగులకు ఏఐ ద్వారా రూపొందించిన నివేదికను అందిస్తారు. ఇది చికిత్సకు ముందు మరియు తర్వాత చర్మ ఆరోగ్యంలో వచ్చిన మార్పులను శాస్త్రీయంగా చూపిస్తుంది.

# ఎస్సీ రిజర్వేషన్లలో అన్యాయం సరిదిద్దాలి

**గ్రూప్-3 ఎస్సీలకు 7% రిజర్వేషన్ కోరుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి వినతిపత్రం**



బంజారాహిల్స్,మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ హేతుబద్ధీకరణ చట్టం%-%2025 (చట్టం నెం.15 ఆఫ్ 2025)లోని సెక్షన్%-%3 ప్రకారం అన్ని షెడ్యూల్డ్ కులాలకు సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందని పేర్కొంది. అయితే, ఆ ఉద్దేశానికి విరుద్ధంగా రిజర్వేషన్ల అమలులో సమన్యాయం లేకుండా, శాస్త్రీయత లేకుండా రోస్టర్ పాయింట్ల కేటాయింపులు జరుగుతున్నాయని %ఖమీ% నాయకులు ఆరోపించారు.ఈ విధానం వల్ల అత్యంత వెనుకబడిన గ్రూప్%-%1 షెడ్యూల్డ్ కులాలు, అలాగే గ్రూప్%-%3లోని షెడ్యూల్డ్ కులాలకు విద్యా, ఉద్యోగ రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గౌరవ రామచంద్రరావు గారికి %ఖమీ% ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.రాబోయే శీతాకాల సమావేశాల్లో ఈ అంశాన్ని చర్చకు తీసుకువచ్చి, గ్రూప్%-%3లోని 26 షెడ్యూల్డ్ కులాలకు ప్రస్తుతం ఉన్న 5 శాతం రిజర్వేషన్‌ను 7 శాతానికి పెంచాలని, అలాగే 20లోపు రెండు రోస్టర్ పాయింట్ల కేటాయింపుకు తక్షణమే సవరణ చేయించాలని వారు డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు ఈ ఉద్యమం ఆగదని %ఖమీ% నాయకులు స్పష్టం చేశారు.ఈ ఉద్యమంలో పాల్గొనే అన్ని మాల సంఘాలతో కలిసి పోరాడుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో %ఖమీ% రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్ల శ్రీనివాస్ రాజ్, రాష్ట్ర సలహాదారు సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నెం వీరాస్వామి, కార్యదర్శులు గజ్జెల ఆనంద్, సీతల అనిల్‌కుమార్, చామంతుల స్వామి, సలహాదారులు వెడ్డేటి రవి, గ్రేటర్ అధ్యక్షుడు నీరేడు మల్లేష్, మహిళా అధ్యక్షురాలు కవిత, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పత్తి శ్రవణ్, డివిజన్ అధ్యక్షులు రవి, శ్యామ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# లైబ్రరీల క్యాంపెయిన్ పోస్టర్ ఆవిష్కరణ



ముషీరాబాద్,మేజర్న్యూస్ :విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఊరూరా గ్రంథాలయ స్థాపక కోసం ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. క్యాంపెయిన్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం ఆవిష్కరించారు. స్టార్ట్ లైబ్రరీ, సేవ్ లైబ్రరీ అంటూ ఈ క్యాంపెయిన్ ప్రారంభిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు,తెలుగు విశ్వవిద్యాలయం కీర్తిపురస్కార గ్రహీత అనుముల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. హబ్సిగూడలో ప్రొ.కోదండరాం నివాసంలో ఈ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. వినోద్‌రెడ్డి, అందోజు నాగభూషణం, మంద అనిల్, సతీశ్, కొమ్మ కుమార్, కొమ్మ సతీశ్, ఎస్కే ఉస్మాన్‌పాష తదితరులు పాల్గొన్నారు. ప్రొ.కోదండరాము మాట్లాడుతూ విపంచి ఫౌండేషన్ ప్రతినిధులను అభినందించారు.

### ఈనెల 20, 21వ తేదీల్లో హైటెక్ సిటీ దగ్గరలోని హైటెక్స్‌లో భారీ ప్రైజ్ మనీతో చెస్ పోటీలు

సోమాజిగూడ /మేజర్ న్యూస్ : చెస్ ప్రేమికులను ఉర్రూతలూగించే రీతిలో, భారీ ప్రైజ్ మని తో ఈనెల 20, 21వ తేదీల్లో హైటెక్ సిటీ దగ్గరలోని హైటెక్స్ లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సందీప్ నాయుడు తెలిపారు. ఆయన జూబ్లీహిల్స్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఏకాగ్ర చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మెగా ఇంటర్నేషనల్ చెస్ పోటీలను రంగం సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ప్రపంచస్థాయిలో జరుగుతున్న ఈ చెస్ పోటీలకు ఇంటర్నేషనల్ గ్రాండ్ మాస్టర్స్ తో పాటు పలు దేశాల క్రీడాకారులు, జాతీయ, రాష్ట్రీయ క్రీడాకారులు హాజరై పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఏపీ గ్రాండ్మాస్టర్ లలిత్బాబుతో పాటు ఇతర టాప్ సీడ్ క్రీడాకారులు హాజరై చెసపోటీలను రసవత్తరం చేయనున్నారని చెప్పారు. చెస్ క్రీడలను అందరూ ఆదరించాలని, పోటీలను వీక్షించాలని కోరారు.

# రామాయంపేట పట్టణంలోని అమోఘ్ గ్రాండ్ రెస్టారెంట్‌లో ఆహార భద్రతా అధికారి విస్తృత తనిఖీలు

## మెదక్ జిల్లా ఆహార భద్రత అధికారి స్వదీప్ కుమార్





**రామాయంపేట మేజర్ న్యూస్**

హెూటళ్లు, రెస్టారెంట్ల పై,చర్యలు తీసుకుని, ఆహార భద్రత ప్రమాణాలను మెరుగుపరచడమే విస్తృత తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని మెదక్ జిల్లా ఆహార భద్రత నియంత్రణ అధికారి స్వదీప్ కుమార్ తెలిపారు.బుధవారం రామాయంపేట పట్టణంలోని అమోఘ్ గ్రాండ్ రెస్టారెంట్‌లో ఆహార భద్రతా అధికారి విస్తృత తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీలో గడువు ముగిసిన ఆహార ఉత్పత్తులు – దుకాణంలో బూజు బట్టిన ఉన్న పాపడ్‌లు కనిపించాయి, స్టోర్ రూమ్‌లో దొరికిన గడువు ముగిసిన షెజ్వాన్ సాస్ బాటిళ్లను రెస్టారెంట్‌లోని చైనీస్ వంటగదిలో ఉపయోగిస్తున్నారు. ఈ వస్తువులను ధ్వంసం చేశారు. ఇతర ఉల్లంఘనలను గుర్తించి నోటీసు జారీ చేశారు, జరిమానా విధించడానికి కేసు నమోదు చేయడానికి పంచమామ చేశారు.ఈ సందర్భంగా ఆహార భద్రత తనిఖీ అధికారి స్వదీప్.కుమార్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న హెూటల్ లో రెస్టారెంట్లు యాజమాన్యాలపై ఫుడ్‌సేఫ్టీ ఉక్కుపాదం మోపుతున్నదని అన్నారు. ఆహార నాణ్యత ప్రమాణాలు పాటించని హెూటళ్లు, రెస్టారెంట్లు, బార్లతో పాటు సూపర్ మార్కెట్లు, ఐస్‌క్రీం పార్లర్లు ఇతర వాటిపై విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘించిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు.ఈ తనిఖీలలో ఫుడ్ శాంపిల్స్ అసిస్టెంట్ నజీర్, సిబ్బంది, అరవింద్ పాల్గొన్నారు.

# ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ప్రారంభోత్సవం చేసిన ప్రజా ప్రతినిధులు



**రేగోడు మేజర్ న్యూస్:**

జర్నలిస్ట్ శివ శంకర్ గౌడ్ ఏర్పాటు చేసిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను నూతనంగా ఎన్నికైన రేగోడు గ్రామ సర్పంచ్ పర్విన్ సుల్తానా చోటు మియా, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా రేగోడులో బుధవారం ప్రారంభోత్సవం చేశారు. వారు మాట్లాడుతూ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ మంచి లాభాల బాటలో నడవాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధనలక్ష్మి మల్లికార్జున్, ఏఎంసి డైరెక్టర్లు శ్రీధర్ గుప్తా,ఫాజిల్,చిద్రే కృష్ణ, శివకుమార్,మాజీ ఎస్ఎంసి చైర్మన్ దశరథం,లతీఫ్, భాస్కర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొడూర్ గ్రామ నూతన పాలకవర్గానికి అభినందించిన గ్రంధాలయ సంస్థ చైర్మ్ అంజయ్య

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కోడూర్ గ్రామం రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 14న జరిగిన ఎన్నికల్లో మండలంలోని కోడూరు గ్రామ పంచాయతీల్లో నూతనంగా ఎన్నికైన నూతన సర్పంచ్ పాంపాటి మల్లమ్మ నాగయ్య ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు కార్యకర్తలు కలిసి బుధవారం నాడు సంగారెడ్డిలోని గారి నివాసంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. వారికి అభినందించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందఠరేగా నూతన పాలకవర్గాన్ని సన్మానించి స్వీట్లు తినిపించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పాంపాటి మల్లమ్మ నాగయ్య ఉప సర్పంచ్ మరియు గ్రామ నూతనంగా ఎన్నికైన వార్డ్ మెంబర్స్ నాయకులు యువ కార్యకర్తలు పాల్గొన్నారు



# చేపలు పట్టేందుకు వెళ్లిన మత్స్య కార్మికుడు ప్రమాదవశాత్తు మృత్యువాత.

**రామయంపేట, మేజర్ న్యూస్**



చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లిన మత్స్య కార్మికుడు ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన ఘటన రామాయంపేట మున్సిపల్ పరిధి గొల్పర్తిలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన తొంటవాలి సిద్ధరాములు (59) మంగళవారం మధ్యాహ్నం గ్రామ శివారులోని చెరువులో చేపల వేటకు వెళ్లాడు.ప్రమాద వశాత్తూ చెరువులో జారిపడి ఊపిరాడక చనిపోయాడు.అతను రాత్రి వరకూ ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు వెతకగా.. చెరువు వద్ద అతని ఆనవాళ్లు గుర్తించారు. గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహం బయటకు తీశారు.ఈ మేరకు బుధవారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నూతన సర్పంచ్ లకు ఘన సన్మానం



**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

ఇటీవల జరిగిన గ్రామ పంచాయతి ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థులు విజయం సాధించిన సర్పంచ్ లకు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. బుధవారం ఎమ్మెల్యే మాణిక్ రావు విజయం సాధించిన సర్పంచ్ గోవర్ధన్ రెడ్డికి శాలువతో సన్మానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ప్రజలు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన ఎన్ని భయం బ్రాంతులకు గురి చేసిన దైర్యంగా బిఆర్ఎస్ పార్టీ వైపూ ఉన్నారని గుర్తు చేశారు. రాయిపల్లి ( డి) గ్రామ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, వార్డు మెంబర్ లు గొల్ల మోహన్, అయిదాల నిరంజన్, మంద శ్రీశైలం (భాస్కర్), కల్లు రాజు, స్వామి దాస్, కల్లు ప్రభాకర్, సంజీవరావు, శాంతి కుమార్, బి. మోహన్, మధుకర్ లను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ అత్మ కమిటి చైర్మన్ విజయకుమార్, పార్టీ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిరంజీవి రెడ్డి, మోహన్ రెడ్డి, బిడెకన్నె గోపాల్ రెడ్డి, ఎం. విజయకుమార్, సొసైటీ డైరెక్టర్ రవి కుమార్, అమర్ నాథ్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, కెంపుల బక్కన్న, పాండురంగారెడ్డి, విఠల్ రెడ్డి, గొల్ల రాజు, బి. సంజీవరెడ్డి, కొండాపురం శ్రీనివాస్, బండారి గోపాల్, బండారి నర్సింలు, బేగరి రాఘువేందర్, బేగరి నాగేష్, కుమ్మరి నాని, కాంతా రెడ్డి, సామెల్, బుష్, అష్వాక్, కెంపుల వేణుగోపాల్, మిదొడ్డి వసంత్ తదితరులు పాల్గొన్నారు.